విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 11, ఆగస్టు 2023

రహదారికి ఇరువైపులా పొదలను తొలగించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : రహదారికి ఇరువైపులా వాహనాలు రాకపోకలు కనపడే విధంగా పొదలను తొలగించాలని అనంతపురం రేంజ్ డి ఐ జి ఆర్యన్ అమ్మిరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా ఏ.ఆర్ కానిస్టేబుల్ యు.కిరణ్ కుమార్ మృతికి కారణమైన రోడ్డు ప్రమాద ఘటనా స్థలిని . అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ కె.శ్రీనివాసరావులతో కలిసి పరిశీలించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతం బ్లాక్ స్పాట్‌గా గుర్తించారు. వేగ నియంత్రణ కోసం ఆ ప్రాంతంలోని రోడ్డుకు అటు ఇటు వాహనాలు తిరగకుండా ఐరన్ బ్యారికేడ్స్ తో మూయించాలని ఆదేశించారు. కాషన్ బోర్డ్స్, రంబుల్ స్ట్రిప్స్, క్యాట్ ఐస్, లైటింగ్ ఏర్పాటు చేయించాలని సూచనలు జారీ... యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలన్నారు. ఆ ప్రాంతంలోని జాతీయ రహదారి విజిబుల్ గా కన్పించేలా రహదారికి ఇరువైపులా పొదలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎఐ ఇంజనీర్లు, త్రీటౌన్ సిఐ ధరణీకిశోర్, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పై కేసు నమోదు దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర-ఉరవకొండ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రతిపక్ష నాయకుడు అయిన చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆరోపించారు. గురువారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని ఇది ఎంతకాలం కొనసాగదని పేర్కొన్నారు. ప్రాజెక్టుల సందర్శన కోసం ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు వెళుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి భయం పట్టుకున్నదని అందుకే ఆయనపైకేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ వ్యవస్థలపై గౌరవం గాని ప్రజాస్వామ్యంపై నమ్మకం కానీ లేకుండా పోయిందని అందుకే ఇష్టారాజ్యాంగ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు యొక్క ఆలోచన విధానాలు రాష్ట్ర ప్రజలందరికీ 40సంవత్సరాలుగా తెలుసని ఆయనకు కేవలం అభివృద్ధి పట్లఆకాంక్ష,రాష్ట్ర ప్రజల అభివృద్ధి పైన ఆయన పని చేస్తారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై కేసులు నమోదు శోచనీయమన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరంకుశ విధానాలకు తావు లేదన్నారు. చరిత్రలో ఎంతోమంది హిట్లర్ లాంటి నియంతులు ఇలాంటి విధానాలను అవలంబించి కనుమరుగయ్యారని ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే ఆరోపించారు.

60 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో రూ.60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం వైఎస్ఆర్సిపి యువజన విభాగం జోనల్ చైర్మన్ వై. ప్రణయ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు సీఎం జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాకెట్ల గ్రామంలో గడప గడప నిధులు రూ.20 లక్షలు, ఉపాధి హామీ నుండి 25 లక్షలు, మండల పరిషత్ నుంచి మరో రూ.15 లక్షలు మొత్తం 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివమ్మ, ఎపిపి చంద్రమ్మ, జెడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య కమ్మ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, పెన్నహోబిలం మాజీ చైర్మన్ అశోక్ కుమార్, దయ్యాలు నాగరాజు, రామిరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం ఆరోపణలపై విచారణ చేపట్టండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీలో 2019 సంవత్సరం నుంచి మేనేజ్మెంట్ కంటెన్సీ బిల్లులు, మరియు ఉప సర్పంచ్ కు పనులు కేటాయింపు లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఆరోపణలపై ఉన్నత స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు మీనుగా రామాంజనేయులు, రవి, మున్నెన్ సాబ్,చేజాల ప్రభాకర్, మరియు జిలాన్ భాష,కురవ రమేష్ గురువారం ఎంపీడీవో అమృత్ రాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్సీ చేతులమీదుగా నియామక పత్రం అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణ, మండలానికి ప్రభుత్వ ఖాజీగా నియమింపబడ్డ టి. మహమ్మద్ యూనుస్ నియామక పత్రాల ను గురువారం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ శివరామ రెడ్డి అంద జేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పరమ పవిత్రమైన పదవిని అల్లా ఆశీసుస్సలతో చేకూరిందని దానిని సద్వినియోగము చేసుకొని ముస్లిం మైనారి టీల మత సంబంధ వివాహ కార్యక్రమాలు ఇతర నిర్దేశించబడిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ముస్లిం సోదరులందరికి అందుబాటులో ఉంటూ అల్లా సేవలో కృతార్థులు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఖాజీ పుష్ప మాలతో శాలువాతో ఎమ్మెల్సీని సన్మానించారు. వైసిపి నాయకులు మస్తాన్వలి, జిలాన్, రహంతుల్లా, నూర్, దిద్దెకుంటా సూరి, మాలాపురం కేశన్న, రేణుమాకులపల్లి రామకృష్ణ, వెలిగొండ బుషప్ప, చుక్కా రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని రంగప్ప కాలనీలో గురువారం ఏపీ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ తాడపత్రి పట్టణంలో సెప్టెంబర్ నెలలో జరగబోతున్న బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఏపీవ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శులు కామ్రేడ్ జెలి విల్సన్, ఆవుల శేఖర హాజరవుతారు. ఈ బహిరంగ సభలో రైతుల, రైతు కూలీల, వ్యవ సాయ కూలీల సమస్యల పైన చర్చించి ఒక కార్యా చరణ రూపొంది స్తామన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఉపాధి కూలీలు, కార్మిక సంఘాలు బహిరంగ సభకు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య రైతు సంఘం నాయకుడు నారాయణరెడ్డి, రామాంజి, సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధికి దూరం...హుండీలకే పరిమితం...అక్కోర్డు అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-గుంతకల్లు : పవిత్రమైన పుణ్యక్షేత్రంగా మారిన మస్తాన్ వలి దర్గాలో అభివృద్ధికి దూరంగా ఉంటూ హుండీలకే పరిమితంగా ఒక్ఫోర్డ్ అధికారుల నిర్లక్ష్యం నిదర్శమని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్ ప్రశ్నించారు. దూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు మస్తాన్వలి స్వామిని దర్శించుకోవడానికి వస్తుంటారని అయితే ఇక్కడ ఒక్ఫోర్డ్ అధికారుల నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కనబడుతుందని ఉన్నతాధికారులకు తెలియజేశారు. పేర్కొన్నారు. ఎంతో వైభవంగా జరిగే స్వామివారి గంధం కందూరీలు తదితర కార్యక్రమాలకు నీటి సమస్య మరుగుదొడ్లు మెడికల్ క్యాంపు తదితర భక్తులకు సౌకర్యంగా కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహించారని అయితే ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎటువంటి అసౌకర్యాలు జరక్కుండా భక్తులు క్షేమంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని

ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : అనంత నగరంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాటాడారు. నగరంలో యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్న గుజ్జల సురేష్ అనే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడంతో వైసిపి కార్పొరేటర్ సాకే చంద్ర అతని అనుచరులు స్టేషన్ పై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సై సీట్లో కూర్చునేందుకు ప్రయతించిన కార్పొరేటర్ చంద్ర కానిస్టేబుల్ అడ్డుకోవడంతో అతనిపై దురుసుగా ప్రవర్తించి ఎస్సై మునిస్వామి,మారో కానిస్టేబుల్ శేఖర్,మహిళా కానిస్టేబుల్ రాధమ్మపై దాడికి దిగడం వైసిపి నాయకుల దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాపర్టీ అని తాము ఎక్కడైనా కూర్చుంటామంటూ కార్పొరేటర్ చంద్ర, అతని అనుచరులు పోలీసులతో వాగ్వాదానికి దిగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విచారం వ్యక్తంచేశారు.తాము అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనుచరులమని మమ్మల్ని ఎదిరిస్తారా అంటూ పోలీసులను బండ బూతులు తిట్టిన కార్పొరేటర్ చంద్రతో పాటు మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై చట్ట పరమైన నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ మర్యాదను కాపాడాలని పై అధికారులను జాఫర్ డిమాండ్ చేశారు. కేవలం దర్యాప్తులకే పరిమితం కాకుండా పోలీస్ స్టేషన్లు, పోలీసుల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా దౌర్జన్య కారులను చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ కార్పొరేటర్ సహా తన అనుచరులను వైసీపీ నాయకులు, కార్యకర్తలను అదుపులో ఉంచుకోవాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన సీపీఐ పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాల్సి వస్తుందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి జాఫర్ సూచించారు.ఈ విషయంపైసెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని పోలీస్ స్టేషన్ పై దాడికి దిగిన వైసిపి కార్పొరేటర్,ఇతరనాయకులు కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

: అనంతపురం నగరం నడిబొడ్డులో పోలీస్ స్టేషన్లో పోలీసులకే ప్రాణ రక్షణ లేకపోతే సామాన్య ప్రజల గతేంటని , వైసిపి నాయకుల దౌర్జన్యానికి జిల్లా ఎస్పీ అడ్డుకట్ట వేయలేదా అంటూ సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు సూటిగా ప్రశ్నించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కార్పొరేటర్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్తే మరో వైసిపి కార్పొరేటర్ సాకే చంద్ర పోలీస్ స్టేషన్ కు వెళ్ళి పట్ట పగలే పోలీసులపై దౌర్జన్యానికి దిగడం నగరంలో ప్రజా స్వామ్యం ఉన్నట్టా లేనట్టా అంటూ శ్రీరాములు విచారం వ్యక్తం చేశారు. విధులు నిర్వహిస్తున్న ఎస్సై సహా, మహిళా కానిస్టేబుల్ పై సాకే చంద్ర, అతని అనుచరులు బూతుల పంచాంగంతో దాడి చేయడం వైసిపి అరాచక పాలనకు నిదర్శనమని ఏకరువు పెట్టారు.ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న అనంత నగరంలో వైసీపీ దౌర్జన్య కారుల అలజడి మళ్ళీ మొదలైందని స్వయానా అర్బన్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరులే అక్రమ మద్యం విక్రఇంచడం, పోలీస్ స్టేషన్లో దాడులకు దిగడం సామాన్య ప్రజలకు చట్టాలపై నమ్మకం కోల్పోయేలా చేస్తోందని అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైసిపి

దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని నీటి ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్ళిన చంద్ర బాబును వైసీపీ దౌర్జన్య కారులు అడ్డుకోవడం శాంతి భద్రతలకు విఘాతంకలిగించడంఅధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే జరుగుతూన్నాయని మండి పడ్డారు. అనంత నగరంలో యథేచ్ఛగా పోలీస్ స్టేషన్ పై వైసీపీ కార్పొరేటర్ దాడికి దిగితే బైలబుల్ కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని జిల్లా ఎస్పీని సూటిగాప్రశ్నించారు.ఎక్సైజ్ స్టేషన్లో దాడికి దిగి అడ్డొచ్చిన మహిళా కానిస్టేబుల్ సహా, ఎస్సై మునిస్వామి, కానిస్టేబుల్ శేఖర్ పై దౌర్జన్యానికి పాల్పడిన వైసిపి కార్పొరేటర్ సాకే చంద్ర అతని అనుచరులను కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పందించాలని అనంత నగరాన్ని రౌడీలు, గుండాలు తిరిగే నగరంగా చెయ్యొద్దని హితవు పలికారు.సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపిర,నాయకులు చాంద్ బాష, మునాఫ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ మృతదేహాన్ని సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం శివార్లలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లా ఏ.ఆర్ కానిస్టేబుల్ యు.కిరణ్ కుమార్ (ఏ.ఆర్ పి.సి 2492)మృతదేహాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కె.శ్రీనివాసరావు సందర్శించారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భర్తతో పాటు భార్య అనిత కూడా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగుళూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది.ఊహించని దుర్ఘటన అని... యు.కిరణ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. మృత దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, వెళ్లారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో కదిలిన విద్యార్థి లోకం

విశాలాంధ్ర-రాప్తాడు : దేశంలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై 80 ఏళ్ళు నిండిన సందర్భంగా విద్యార్థుల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కదిలింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా రాప్తాడు మండలంలోని

గోళ్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల విద్యార్థులు గురువారం క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ సమీరకృష్ణభరత్ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతపట్టి నిర్వహించారు. ఎస్సై ఆంజనేయులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు నాటి సంగ్రామ కాలాన్ని, నాటి వీరుల స్ఫూర్తిని తలుచుకుంటూ నినాదాలు చేశారు. వీరుల త్యాగాలను తలచుకుంటూ నాటి విముక్త పోరాటంలో యోధుల స్ఫూర్తిని, వారిని మరోసారి స్మరించుకోవాలని సమీరకృష్ణభరత్ విద్యార్థులకు ఉద్బోధించారు. ఎన్నో అవమానాలు, బాధలు, దుఃఖాలు దాటుకుని సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవడం నేడు అందరి బాధ్యత అని అన్నారు. ఓ సమున్నత లక్ష్యంతో చేపడుతున్న ఇటువంటి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలకు ఓ గొప్ప నివాళి వంటివి అని, అదేవిధంగా వారిని గౌరవించుకునే తీరుకు ఇవి సంకేతంగా నిలుస్తాయన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని, స్వాతంత్ర్య ఫలాలను చాటి చెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విభిన్న రాష్ట్రాల వేషధారణలతో, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల వస్త్రధారణలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు మెంబర్ ఎన్నికకు నాలుగు నామినేషన్లు

విశాలాంధ్ర - రాప్తాడు : మండలంలోని ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయతీలో రెండో వార్డుకు (బీసీ- జనరల్)ఈనెల 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఈఓఆర్డీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రెడ్డి గురువారం సాయంత్రం తెలిపారు. ప్రసన్నాయపల్లి 2వ వార్డు మెంబర్ సాకే కృష్ణమూర్తి కొన్ని నెలల క్రితం మరణించారు. ఈ రెండో వార్డు మెంబరు ఎన్నిక కోసం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. గురువారం నామినేషన్ ప్రక్రియ ముగియగా వైసీపీ మద్దతుదారులుగా సాకే ఆదిలక్ష్మి రెండు సెట్లు, వి. శ్రావణ్ కుమార్ ఒక సెట్టు, టిడిపి మద్దతుదారుగా పి.వెంకటేశులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు ఈనెల 14న విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఎన్నికలు 19వ తేదీన ఉదయం 7 నుంచి 1:00 వరకు ఉంటాయని అనంతరం ఫలితాలు లెక్కింపు ఉంటుందన్నారు.

చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-తాడిపత్రి : చిరంజీవి పై వైసీపీ నాయకులు, మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కుందుర్తి నరసింహా చారి గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది నిజాలే మాట్లాడారన్నారు. ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం ప్రత్యేక హోదా, రోడ్ల నిర్మాణం గురించి, ప్రాజెక్టుల గురించి, పేదవాడి కడుపు నింపే ఉద్యోగ ఉపాధి కల్పన గురించి ఆలోచించి రాష్ట్రాన్ని ముందుకు నడిపించండి. అలా కాదని పిచ్చుక పై బ్రహ్మాస్త్రం లాగా ఇండస్ట్రీ మీద పడతా రేంటి ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే ప్రభుత్వాలను గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఆయన చెప్పిన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి వైపు దృష్టి సారించకుండా పట్టుమని పది నిముషాలు తమ శాఖలు గురించి మాట్లాడలేని మంత్రులందరూ మీడియా ముందుకు వచ్చి అదేదో బ్రహ్మాండం బద్దలైనట్టు ఏదేదో ఆయన గురుంచి మాట్లాడటం సరికాదని ఏద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమపై కాకుండా ఉద్యోగాలు, పేదలపై దృష్టి సారించాలన్న మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలను తెలుగు ప్రజలందరూ సమర్థిస్తున్నారనే విషయాన్ని వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలని హితవు పలికారు.

ముగిసిన వార్డు సభ్యులు నామినేషన్

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధరగట్ట, బోల్లనగుడ్డం, గ్రామాల్లో ఇద్దరు వార్డు సభ్యులు ఇటీవల మృతి చెందడంతో వార్డు సభ్యులు ఎన్నిక కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా బుధ,గురువారాలు రెండు రోజులు పాటు నామినేషన్ల స్వీకరణ జరిగింది. రెండు గ్రామాల నుండి రెండే నామినేషన్లు దాఖలు అయినట్లు పిఓపిఆర్డి విజయమ్మ తెలిపారు. శ్రీధరఘట్ట గ్రామంలోని మూడో వార్డు స్థానానికి కురుబ హనుమంతప్ప, బోల్లనగుడ్డం గ్రామంలోని మూడో వార్డు స్థానానికి హవళగి వెంకటేశులు నామినేషన్ దాఖలు అయినట్లు తెలిపారు. మరో ఎవరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా తీర్మానించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదిలింగ, మల్లికార్జున, నాగేంద్ర, వన్నూరుస్వామి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలించి...చిన్నారుల ఆరోగ్యాన్ని, ఎదుగుదలను కాపాడండి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : చిన్నారుల ఆరోగ్యానికి, వారి ఎదుగుదలకు హానికరంగా మారిన నులిపురుగులను సమూలంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం నగరం లోని అరవింద్ నగర్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ కార్పొరేషన్ మున్సిపల్ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి హాజరై అల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలే దేశ సంపదకు చిహ్నంగా అభివర్ణిం చారు. విద్యార్థి దశ నుంచి ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెల కొల్పాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1-19 సంవత్సరాల వయ సున్న అందరు పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ తరఫున అల్బెండజోల్ మాత్రలను పిల్లలందరికీ మాత్రలను వేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిసు న్నాం న్నారు. డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, కార్మిక సంఘం ప్రతినిధి చవ్వారాజశేఖర్ రెడ్డి, డీ.ఎం. హెచ్.ఓ డాక్టర్ యుగంధర్, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డిఈఓ సాయిరాం, ఆర్ఐఓ,ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సంద ర్భంగా గురువారం డాక్టర్ గీతభార్గవి ఆధ్వర్యంలో అలబెండజోల్ మాత్రలు 1సం" నుండి 19సం" వయసు వరకు గొనేహాల్ గ్రామంలో విద్యార్థులకు తినిపించడం జరిగింది.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనా నికి ముందు, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి, రక్తహీనత రాకుండా పోస్టికాహారం తినాలన్నారు. సూపర్వైజర్ ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు వెంకట రమణ, ఈశ్వరమ్మ ,ఎంఎల్ హెచ్‌పిగౌతమి,ఆశలు సరళ లావణ్య పాల్గొన్నారు.

శింగనమల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలలో ఏడాది వయసు నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలచే మింగించారు. నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్నిఎంపీడీఓనిర్మల కుమారి, ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, చేతుల మీదుగా ప్రారంభించారు.వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల ద్వారా సంక్రమించే రక్తహీనత ను అధిగమించడానికి ఏడాదికి రెండు మార్లు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. పిల్లలు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పిల్లలు బయటకు వెళ్లే సమయంలో చెప్పు లు ధరించి వెళ్లాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్ల ను ఉపయోగించుకోవాలన్నారు.ఆల్బెండజోల్‌మాత్రలముంగిరక్తహీనతను నివారించాలన్నారు.ఎంఎల్ హెచ్ ఓ దివ్య భారతి, ఏఎన్ఎం శైలజ, ఎంపీహెచ్ఏ ఆది నారాయణ, ఉపాధ్యాయులు,ఆశాలు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని ఉంతకల్లు, హరేసముద్రం, బొమ్మనహాల్, శ్రీధరఘట్ట, ఉద్దేహాల్, దేవగిరి తదితర గ్రామాల్లోని వివిధ ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం బొమ్మనహాళ్ వైద్య సిబ్బంది నులి పురుగు నివారణ కోసం మాత్రలు పంపిణీ చేశారు. పాఠశాలలకు వెళ్లి మాత్రలను విద్యార్థులకు వేశారు. అలెబ్డండల్ మాత్రలతో నులి పురుగులు నివారిణించవచ్చని వారు అన్నారు. ఈ మాత్రలు వేసుకున్న తర్వాత కొద్ది సమయం పాటు ఏమి తిన కూడదు తాగుకూడదని విద్యార్థులకు సూచించారు.హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, రమణ, జైనాబి, నాగేంద్ర, ప్రిన్సిపాల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

శెట్టూరు : మండలంలోని అన్ని పాటశాలలో చదువుతున్న 19ఏళ్ల లోపు విధ్యార్థులు, పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వైద్యులు సాయి తరుణ్ , గ్రామ సర్పంచ్ కుమార్ మండల విద్యా శాఖ శ్రీధర్ తెలిపారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్బెండజోల్ మాత్రలు వలన ఏవిధమైన ఇబ్బందులు ఉండవని, ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందు బాటులో ఉంటారని తెలిపారు.నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధమ్మ, డాక్టర్ వేణు కార్తికేయ,అంగన్వాడిటీచర్స్అపర్ణ, భీమక్క ఆశ వర్కర్లు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ ఎన్నికకు రెండు నామినేషన్లు

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: మండలంలోని ధనియాన్ చెరువు పంచాయతీ 4 వ వార్డుకు (బీసీ-మహిళ)ఈనెల 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాల్ నాయక్ గురువారం తెలిపారు. ధనియాన్ చెరువు పంచాయతీ 4వ వార్డు మెంబర్ కుళ్లాయమ్మ కొన్ని నెలల క్రితం మరణించారు. ఈ 4 వ వార్డు మెంబరు ఎన్నిక కోసం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా గురువారం నామినేషన్ ప్రక్రియ ముగియగా వైసీపీ మద్దతుదారులుగా ఉరుటూరు రమాదేవి, టిడిపి మద్దతుదారుగా నంద్యాల లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు ఈనెల 14న విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.4 వ వార్డులో మొత్తం 201 ఓట్లు ఉన్నట్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు 19వ తేదీన ఉదయం ఏడు నుంచి ఒంటి గంట వరకు ఉంటాయని అనంతరం ఫలితాలు లెక్కింపు ఉంటుందన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 11,ఆగస్టు 2023

చంద్రబాబు నాయుడు పై కేసులు మోపడం దారుణం

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై కేసులు మోపడం దారుణమని ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పేర్కొన్నారు, సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పై అక్రమ హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమని,ఈ విషయంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగ ప్రకారం రాజకీయ పార్టీల ప్రధాన భూమికను పోషిస్తాయని,మరి ముఖ్యంగా

ప్రతిపక్ష పార్టీలో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై శాంతిభద్రతపై పోరాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం మోహన్, అనీఫ్, రషీద్, వెంకటరమణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం:ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటిఎఫ్) 50వ ఆవిర్భావ దినోత్సవ

వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి హాజరై, స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ గావించారు. అనంతరం స్థానిక యుటిఎఫ్ నాయకులతో కలసి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న 86 మంది రోగులకు ఉచితంగా బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 1974, ఆగస్ట్ 10న అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ, లక్ష్యాలతో ఏర్పడిన యుటిఎఫ్ అనతికాలంలోనే రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతోందని, నాయకులు, కార్యకర్తలు తమ భాద్యతలు సక్రమంగా నెరవేరుస్తూ , ఉపాధ్యాయుల హక్కుల కొరకు నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ విద్య బలోపేతం చేయడానికి నిస్వార్థంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంతోమంది సీనియర్ నాయకులు తమ జీతాలను, జీవితాలను సంఘం కోసం త్యాగం చేశారని, వారి స్ఫూర్తితో యుటిఎఫ్ మరింత బలంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, హరికృష్ణ, రామాంజినేయులు, హరిశంకర్, బిల్లే రామాంజినేయులు, గోపాల్ రెడ్డి, బాలగొండ్ల శివయ్య,నాగేంద్రకుమార్,కుళ్ళయప్ప,ఆంజనేయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యందు గణిత శాస్త్రము, ఒకేషనల్ వాణిజ్య శాస్త్రము (తెలుగు, ఆంగ్ల మధ్యమములలో) బోధించుటకు అధ్యాపకులుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గంటకు 150 రూపాయల ప్రకారం నెలకు పదివేల రూపాయలు మించకుండా గౌరవ వేతనం ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 14వ తేదీ లోపల బయోడేటాను కళాశాల యందు అందజేయాలని తెలిపారు. తదుపరి ఈనెల 16వ తేదీన ఇంటర్వ్యూలను నిర్వహించి నియామకములను చేపడతామని తెలిపారు. మహిళా అభ్యర్థులకు పదవీ విరమణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు సూచించారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-కదిరి: శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండిల లెక్కింపగా భక్తులు నగదు రూపంలో రూ.63,79,076 స్వామివారికి కాను కల రూపంలో వేశారని ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 54 రోజులకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమములో ఆలయ కమిటీ ఛైర్మెన్.జెరిపిటి గోపాల క్రిష్ణ,హుండీ పర్యవేక్షణాధికారి నరసింహరాజు, తనిఖీ అధికారి,దేవస్థానము సిబ్బంది, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ఫణికుమార్, యస్.బి.ఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు యువత జీవనవిధానాల్లో మార్పులు తెస్తాయి

విశాలాంధ్ర-తనకల్లు: క్రీడలు యువత జీవన విధానాల్లో మార్పులు తెస్తా

యని డాక్టర్ బత్తల వెంకటరమణ తెలిపారు. వైఎస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహణలో బాగంగా తనకల్లు మండలములో టోర్నీని సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకట రమణ ప్రారంభించడము జరిగింది.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలాల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా 15000 రూపాయలు రెండవ బహుమతిగా 10,000 అందించడం జరుగుతుందని ఇక్కడ గెలుపొందిన జట్లతో కదిరిలో వైయస్సార్ మెగా టూర్ ని నిర్వహించడం జరుగుతుందని అక్కడ గెలుపొందిన గేట్లకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండవ బహుమతిగా 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు ఇరుజట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేసి బత్తల వెంకటరమణ టోర్నమెంట్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో,వైసిపి కదిరి టౌన్ అధ్యక్షులు బాహుద్దీన్, జాకీర్,జయ రాజుమండల నాయకులు జనార్దన్ రెడ్డి,దళిత నాయకులు పారేష్,కొండా మల్లికార్జున్,నర్సిరెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి,విజయ్ కుమార్,శ్రీని వాస్,నాగేంద్ర,హరి,ప్రకాష్,సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో మండల తహసిల్దార్ కార్యాలయం

ముందు కిరికేర, ఐటిఐ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కిరికేర ఐటిఐ కాలనీ నందు అంగన్వాడి స్కూల్ లేకపోవడంతో, దాదాపు కిలోమీటర్ దూరం చిన్నారులు వెల్లి రావడానికి, రోడ్డు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిన్నారులతో సహా నిరసనలో మహిళలు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఐటిఐ కాలనీ నందు ప్రారంభించాలని, కాలనీ నందు సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి తాము ట్యాక్సు కడుతున్న తమకు ఎందుకు ప్రభుత్వం నుండి సౌకర్యాలు కల్పించలేదని కాలనీ ప్రజలు ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఈకార్యక్ర మంలో కాలనీవాసులు రామలక్ష్మమ్మ,రాధమ్మ,అరుణమ్మ,పార్వతమ్మ, కృష్ణవేణీ, గాయత్రీ,గంగరత్నమ్మ,సిపిఐ నాయకులు చలపతి,ఫక్రుద్దీన్, ఏఐటియూసీ ముత్యాలప్ప,సురేష్,బాలాజీ,కుల్లాయప్ప,రామయ్య,అంజి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగనున్న ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి .అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణ పై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు,డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్లో వేడుకలు నిర్వహించాలని అందుకు సంబందించిన శాఖలు విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. డిఆర్డిపిడి నరసయ్య,డ్వామా పిడి.రామాంజనేయులు,హౌసింగ్ పిడి చంద్ర మౌళేశ్వర్ రెడ్డి,వ్యవసాయ అధికారి సుబ్బారావు,గ్రామవార్డు సచివాలయ నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ ఎస్ వి కృష్ణారెడ్డి, జిల్లాలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యులుగా సర్పంచ్ ముద్దరాజు

విశాలాంధ్ర - అగళి :మండల పరిధిలోని హళ్లికేరా గ్రామ సర్పంచ్ ముద్దరాజు నుఅల్ ఇండియా గ్రామ వంచాయతీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులుగా నియమిం



చారు.ఎంపీపీ రేణుక కామరాజ్ మండలంలోని సర్పంచులు ముద్ద రాజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముద్దరాజు మాట్లాడుతూ నన్నుఆల్ ఇండియా గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యులుగా నియమిం చడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముద్ద రాజును పూలమాలవేసి శాలువా కప్పి మండలంలోని సర్పంచులు, ఎంపీటీ సభ్యులం దరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజ్, వైఎస్ఆర్సిపి నాయకుడు రంగే గౌడ్, సతీష్, సురేష్, ఆరాధ్య, బసవరాజు, సర్పంచులుశివకుమార్, హనుమంతరాయప్ప ,కృష్ణప్ప, రామకృష్ణప్ప, నాయకులు రంగప్ప, మధు, నటరాజ్ , వెంకటస్వామి, రామన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర-అమడగూరు :మండల పరిధిలోని మహమ్మదాబాద్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్.డి.టి. వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా మూడు లక్షల విలువ గల 54 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.డి. శాంతమ్మ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు 1కిలోమీటర్ నుండి 3కిలోమీటర్ల దూర గ్రామాల నుండి పాఠశాల సమయానికి హాజరై విద్య నేర్చుకోవాలని, ఇచ్చిన సైకిలను పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,వాటిని ఎవ్వరూ దుర్వినియోగం చేయ రాదన్నారు. ఆర్ డి టి సంస్థ సహాయ సహకారాలతో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్లను, రైతులకు చెక్ డ్యాం లను తదితర అనేక సౌకర్యాలను కల్పించిందన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శాంతమ్మకు దృశ్యాలువలు కప్పి పూలమా లలతో సత్కరించి కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి టి ఏ టి ఎల్ నరసింగరావు, ఎస్ టి ఎల్ రామ ప్రతాప్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ కవి గద్దర్ కు కవితా నీరాజనం

విశాలాంధ్ర-పెనుకొండ: ఉద్యమకవి గద్దర్ కు కవితా నీరాజనం పేరుతో మడకశిర లో ఈనెల 13న ఆదివారం జరుగుతున్న కవిసమ్మేళనానికి కవులు తమ పేర్లను నమోదు చేసుకోవలెనని శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం,అధ్యక్షులు,జాబిలి చాంద్ బాషా,దళిత హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు హనుమంతు,ఉపాధ్యక్షులు,ఉమర్ ఫారూక్ ఖాన్ ప్రధాన కార్యదర్శి డా.శివన్న ఒక ప్రకటనలో తెలియజేసారు.పాల్గొను కవులు సంప్రదించవలసిన నంబర్లు:- ,6300762315, 919989045318, 9346943336, 944-080-5955..ప్రముఖ విప్లవ వాగ్గేయకారుడు.ప్రజా ఉద్యమ నౌక ,ప్రజా కవి అయిన గద్దర్ మరియు ది సియాసత్ దినపత్రిక ఎడిటర్ జహీర్ అలీఖాన్ మరణానికి సంతాపకంగా కవితా నీరాజన కవిసమ్మేళనాన్ని నిర్వహిస్తు న్నాము.ఈ సందర్భంగా గద్దర్ జీవితం,ప్రజా పోరాటం,సాంస్కృతిక ఉద్యమంపై కవితలు,పాటలు పాడేవారు సంప్రదించండి అని దళిత హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఎం.ఆర్ హనుమంతు తెలియజేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-లేపాక్షి: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు నగరిగెర ప్రాంతానికి సమీపంలో రోడ్డు ప్రమాదం గురువారం సాయంత్రం జరిగింది. లేపాక్షి పరిధిలోని ఉప్పరపల్లికి గ్రామానికి చెందిన వెంకటేష్(65) అనే వ్యక్తి లేపాక్షి నుండి నగరిగెరకు కూతురుని చూడడానికి ద్విచక్రవాహనంలో వెళుతున్నారు. అయితే నగరిగెరకు దగ్గరలో ఎదురుగా వస్తున్న కారు ద్విచక్రవాహనంను ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. విషయం తెలుసుకున్న కొంతమంది అక్కడికి చేరుకుని నగరిగెర నుండి గౌరిబిదనూరు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం గౌరిబిదనూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం. మధ్యలో మృతి చెందారని బంధువులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు కుమార్తె ఉన్నారు.

సమాజ సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: సమాజ సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి ఉందని తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి, కార్యదర్శి నవ కుమార్, కోశాధి .కారి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తుకారాం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పుట్టపర్తి రోడ్డులో గల ట్రస్టు కార్యాలయంలో హెచ్ఐవి వ్యాధికి గురైన ధర్మవరం, మడకశిర ,తాడిపత్రి, అనంతపురంలో నుండి వచ్చిన 20 మందికి నిత్యావసర సరుకులతో పాటు డ్రై ఫ్రూట్స్, బ్రెడ్స్ ను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అనంతరం రామాంజి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిన పడి, తల్లిదండ్రులు లేని వారికి ఈ పౌష్టిక ఆహారంను దా త ఎర్రజోడు చంద్రశేఖర్ ద్వారా అందజేయుట మా సేవగా తాము భావిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చుకు న్నప్పుడు మంచి గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకా కుండా తారక్ చేయుట ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు రాత్రిపూట అనాధలకు, పేదలకు, బిచ్చగాళ్లకు దాదాపు 100 మందికి పైగా భోజన పంపిణీ కూడా దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున

ప్రజలు ఒక విషయాన్ని గమనిస్తూ, తమ కుటుంబంలో ఎవరిదైనా పుట్టినరో జు వేడుకలు, వర్ధంతి వేడుకలుగాని ,వగైరా శుభకార్యాలు గాని జరిగినప్పుడు మా ట్రస్ట్ కు చేయూత నిస్తే ఎంతోమంది పేదల కడుపును నింపిన వారం అవుతామని తెలిపారు. సహకార దర్శి రమేష్, ఉపాధ్యక్షులు వెంకటేశు, ఉప కార్యదర్శి వేణు తోపాటు హేమంత్, గురు, దుర్గ, కరుణాకర్ పాల్గొన్నారు.

వెంటాడుతున్న వర్షాభావం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు మండల వ్యాప్తంగా వర్షాభావం వెంటాడుతోంది. దీంతో కరువు ఛాయలు అలుముకున్నాయి. భూమిని నమ్ముకున్న మట్టిమనిషికి జీవనాధారమైన పంటలు పండించేందుకు వర్షం కరువైంది. ఆగస్టుమాసం మొదటి వారం దాటినా పదునువాన కురవక పోవడంతో వేసవిని మించి ఎండలు మండిపోతున్నాయి. దీంతో వ్యవసాయ భూములు బీళ్లుగా మారాయి., చాలా మంది రైతులు నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాదారంపై ఆధారపడి సాగు చేస్తుంటారు. మామూ లుగా ఈ పాటికి వర్షాలు బాగా వర్షించి భూములన్నీ పచ్చని పైర్లతో కళకళలాడుతుండేవి. చెరువులు, కుంటల్లో వాననీరు చేరి నిండుకుండల్లా దర్శనమిచ్చేవి. రైతులు, కూలీలు పొలం పనుల్లో విమగ్నమై ఉండేవారు. కాని నేడు అందుకు భిన్నంగా ఎక్కడ చూసినా వ్యవసాయ భూముల్లో పైర్లు లేక నిర్జీవంలా కనిపిస్తున్నాయి. కొన్ని చెరువులు, కుంటలు నీరు లేక నెర్రెలు బారాయి. రైతులు, కూలీలు ఏ పనులు లేక వరుణుడి కరుణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామదేవతలకుఉత్సవాలు చేసి మొక్కుకుంటున్నారు. ఏటా రైతులు తమకున్న భూముల్లో సగభాగం వేరుశనగ సాగు చేస్తారు. ఆ పంటపై వచ్చే ఆదాయంతో మిగిలిన సగభాగం మిశ్రమ పంటలకు వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో వేసవిలో కొందరు రైతులు బోరుబావుల కింద వివిధ రకాల పంటలు సాగు చేశారు. రెండు నెలల పంట అయ్యే సరికి బోరుబావుల్లో అక్కడక్కడ భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. వర్షాలుకురవలేదు. దీంతో పంట చేతికందే దశ కొచ్చే సరికి సరైన నీటి తడులు లేక వాడుతున్నాయి. దీంతో దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. ఎకరానికి రైతులు ఆశించినంత దిగుబడి వస్తుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు, కొందరికి విత్తన దశలోనే అవి కూడా రాలేకున్నాయి,ఈ ఏడాది రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. మరికొందరు రైతులు బీడు భూములుగా వదిలేశారు ఇప్పటికే బోరుబావుల్లో నీరు వచ్చేకొందరురైతులు సొంత భూముల్లో నారు మడులు చేశారు. కొందరు వివిధ రకాల పంటలు పెట్టడానికి నర్సరీలకు విత్తనాలు అందించి ఒక్కో మొక్కకు రూ.0.45ల నుండి రూ.0.55ల వరకు ఒప్పందంతో పెంచుతున్నారు. వారం పది రోజుల్లో నాటు వేయాల్సి ఉంది. కాని నేటికీ వాన జాడలేదు. దీంతో రైతుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే ఎకరాకు మొక్కలకు రూ.10,000ల నుండి రూ.20,000లు, దుక్కికి రూ.2000లు, ఎరువు రూ.12,000ల నుండి రూ.16000వరకు మొత్తం రూ.60,000ల వరకు ఖర్చు చేశారు. ఇదంతా మొక్క దశ వరకు మాత్రమే. అయినా వారం పది రోజుల్లో వాన కురవక పోతే ఆ మొత్తం నష్ట పోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. వాన కురవకపోతే రబీ సీజనులో కూడా దుర్భిక్షం తాండవించే అవకాశం లేకపోలేదు అంటూ ఆకాశం వైపు చూస్తున్నారు. ఏది ఏమైనా రైతులు నష్టపోకుండా వర్షాభావాన్ని బట్టి పంటలు వేసుకోవలసి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

18 వార్డుకి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న 18వ వార్డు సభ్యులు వృత్తిరీత్యా రాజీనామా చేయడంతో అవార్డుకు ఉప ఎన్నిక నిర్వహించారు, అందులో భాగంగా గురువారం ఉదయం 11 గంటలకు 18 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గొల్ల నరసింహప్ప నామినేషన్ దాఖలు చేయగా వారికి శివారెడ్డి ప్రతిపాదించారు, అనంతరం ఎన్నికల అధికారి సుధాకర్ మరియు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఈఓఆర్డి సుధాకర్ కు గొల్ల నరసింహప్ప ఆ పార్టీ నాయకులు నామినేషన్ పత్రాలు అందజేశారు, అలాగే రెండవ నామినేషన్ కింద మంజుల నామినేషన్ దాఖలు చేయగా అశ్వర్థ నారాయణ బలపరిచారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజానాగేనాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరు శంకర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్



ధనుంజయ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర ,ఆస్పత్రి కమిటీ చైర్మన్ చింతా రామచంద్ర రెడ్డి, అగ్రి అడ్వైజర్ కమిటీ మెంబర్ పాటూరి లక్ష్మి రెడ్డి, వార్డ్ మెంబర్లు చిట్టా శాంతా తులసి కుమార్, రంగారెడ్డి, అతావుల్లా, సుభహాన్ సాబ్, హిదా యతుల్లా, అన్సర్, రమేష్, గంగోలి, గంగాధర్ , సర్పంచ్లు ప్రభాకర్ రావు, ఆదినారాయణ, నర్సిరెడ్డి, వాసుదేవ నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూలి పురుగుల నివారణలో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-ధర్మవరం: నులిపురుగుల నివారణలో పిల్లలందరూ ఆరోగ్యంగా

ఉంటారని పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్. జగదీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం లో భాగంగా పట్టణంలోని లింగశక్తి పాలెం లో గల అంగన్వాడి సెంటర్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు చేతులమీదుగా ఆల్ బెండజోల్ టాబ్లెట్స్ ను పంపిణీ చేశారు. డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పిల్లలు ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోనే అలవాటుగా చేసుకోవాలన్నారు. ఆహారాన్ని తీసుకొన దానికి మునుపు తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని తెలిపారు. అలా చేయని యెడల అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. ఎంఓ అసిస్టెంట్. అన్నా లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం. వరలక్ష్మి, ఆశా వర్కర్ హైదర్బి ,అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామీణ ప్రాంతాలలో గల మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని దిశా డి.ఎస్.పి.. కెవిఎన్. వరప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ మహిళ పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాక్షన్ గ్రామాల్లో ఇప్పటినుంచి అప్రమత్తంగా ఉండడంతో పాటు,చట్ట వ్యతిరేక కార్యకలాకాలపై నిఘా ఉంచి,ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఐకు గాని, ఎస్సై కిగాను సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. డ్యూటీ చార్టులో ఉన్న విధులను సక్రమంగా చేయాలి అని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా దిశా యాప్ పై పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు యువతులకు బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గౌస్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఆకతాయిలు హల్ చల్

▶టిప్పర్ డ్రైవర్ పై కత్తులతో దాడి

▶పోలీసుల అదుపులో 8 మంది ఆకతాయి

విశాలాంధ్ర - లేపాక్షి : మత్తులో మునిగితేలతో అవసరాల కోసం అర్ధరాత్రి సమయంలో8 మంది ఆకతాయిలో అర్ధరాత్రి హల్ చల్ చేసి రోడ్డుపై వెళ్తున్న డ్రైవర్ పై కత్తులతో దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం రాత్రి వివేకానంద జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల సమీపంలో చోటు చేసుకుంది. లేపాక్షి ఎస్ఐ మునీర్ అహ్మద్ గురువారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలమత్తూరు మండలంలోని గాద్రాలపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్రెడ్డి డ్రైవర్ బుధవారం రాత్రి టిప్పర్లో రాళ్ల లోడు వేసుకుని లేపాక్షి నుండి శిరివరం వెళుతున్నారు. అయితే లేపాక్షి సమీపంలోని విజెడ్పి పాఠశాల సమీపంలో ఒక ఆటోలో 8 మంది గుర్తు తెలియని అకతాయిలు టిప్పరు ఆపారన్నారు. మొదట అగ్గిపెట్టె అడిగిన అనంతరం భాషా ఆన్స్ కూడా డ్రైవర్ను . అడిగారని నాదగ్గర లేదని సమాధానం ఇవ్వగా జేబులో నుండి కత్తులు తీసి గొంతుపై పెట్టి బెదరించినట్టు ఆయన పేర్కొన్నారు. మద్యం మత్తులో ఉన్న ఆకతాయిల బెదరింపుల భయపడి తప్పించుకుని పరిగెత్తుతుండగా అతనిని వెంటాడి పక్కనే ఉన్న ముళ్ళ పొదల్లో తోసి చితకబాదారన్నారు. జరిగిన సహచర డ్రైవర్లుకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు. అప్రమత్తమైన పోలీసులు రాత్రంతా గాలించి దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. అయితే లేపాక్షి లో ఎన్నో రోజులుగా ఈ మత్తు దందా జరుగుతున్నట్టు యువత చెడు మార్గంలో బానిసలై ఇలాంటి దాడులకు పాల్పడుతున్నట్టు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పరిగి: గర్భవతులు తమకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నచో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లోని వైద్యులను సంప్రదించాలని పరిగి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జననీ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ గర్భవతులు ప్రసవం అయ్యేంతవరకు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, అంతేకాకుండా పోషక విలువలు, ఐరన్ సమృద్ధిగా కల ఆకుకూరలు, పండ్లు, కాయగూరలు తీసుకోవాలని సూచించారు. సాధారణ పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు, వారి సహాయకులకు దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఉచిత పౌష్టిక ఆహార భోజన సదుపాయాన్ని కల్పించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా రవికుమార్

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా రవికుమార్ గురువారం బాధితులు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న లక్ష్మయ్య గుంతకల్లుకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్గా రవికుమార్ బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజ్ అభివృద్ధికి తన వంతు కృషి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు. నూతన ప్రిన్సిపాల్ బోధన బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రెండు వార్డు స్థానాలకి 7 నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - ఆగళి : రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో ఖాళీ అయిన సర్పంచ్ వార్డ్ మెంబర్ స్థానాలకు ఉప ఎన్నికలు ఈనెల 19వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అందులో భాగంగా ఆగళి 2 వ వార్డు మెంబర్ స్థానానికి 4 నామినేషన్ లు వేయగా అందులో ఇద్దరు వైసీపీ అభ్యర్థులు లక్ష్మి నరసప్ప, హనుమంతరాయప్ప, తెలుగుదేశం పార్టీ తరవున నరసింహమూర్తి, నందకుమార్ లు నామినేషన్లు వేశారు.పి బ్యాడిగేరా వార్డ్ మెంబర్ స్థానానికి ముగ్గురు నామినేషన్లు వేయగా అందులో ఇద్దరు వైసీపీ అభ్యర్థులు రంగప్ప, నాగేష్ లు కాగా తెలుగుదేశం పార్టీ తరపున శివలింగప్ప నామినేషన్లు వేశారు. గురువారం మండల టిడిపి ముఖ్య నాయకులతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారిణి పద్మకు నామినేషన్ పత్రాన్ని ఆయా పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కుమార్ స్వామి,జడ్పీటీసీ ఉమేష్,నాయకులు సర్వేయర్ హనుమంతరా యప్ప, తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప పాల్గొన్నారు.

టెండర్ పై అవగాహన సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఆర్టీసీ డిపోలో ఖాళీగా ఉన్న దుకాణ ములపై,టెండర్ పై సిబ్బందికి అవగాహన సమావేశమును డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెండర్లు కోరడం జరిగిందని, వ్యాపారస్తులు, సిబ్బందికి టెండర్లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 17వ తేదీ పుట్టపర్తిలో జిల్లా ప్రజా రవాణా అధికార కార్యాలయము నందు మధ్యాహ్నం రెండు గంటల లోపు జరుగునని తెలిపారు. హిందువులకు సంబంధించిన టెండర్ ఫారములు ఈ నెల నాలుగవ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డిపో మేనేజర్ ధర్మవరం వారి కార్యాలయంలో ఆఫీసు పని దినములలో టెండర్ ఫారములు రూ.885 అమ్మబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు సిబ్బంది ఈ టెండర్లపై తమ సహాయ, సహకారాలు కూడా అందించాలని తెలిపారు.

తక్కువ ధరకే త్రివర్ణ పతాకం విక్రయాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాయగూరల మార్కెట్ వీధిలో గల ప్రధాన తపాలా కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు త్రివర్ణ పతాకమును కేవలం 25 రూపాయలకే విక్రయిస్తున్నట్లు పోస్ట్మాస్టర్ వెంకటరామిరెడ్డి, అసిస్టెంట్ పోస్ట్మాస్టర్ వేదాంతులు గురువారం తెలిపారు. వారు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ వ్యాపారస్తులు, ఈ జాతీయ పతాకమును అధిక సంఖ్యలో కొనుగోలు చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15వ రోజు ప్రతి ఇంటి మేడపైన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, భారతీయ గొప్పతనాన్ని చాటాలన్నీ తెలిపారు.

రౌడీ షీటర్ ఆత్మహత్య

విశాలాంధ్ర-లేపాక్షి: మండల పరిధిలోని పులిమితి పంచాయతీకి లోని

తిలక్ నగర్ కు చెందిన భరకుతుల్లా (25) అనే రౌడీ షీటర్ బుధవారం రాత్రి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ మునీర్ అహమ్మద్ గురువారం తెలిపారు. ప్రమాదవ శాత్తు కాలు విరిగిన మృతుడు గత కొంత కాలంగా అల్లరి చిల్లరగా తిరుగుతుండేవాడని పేర్కొన్నారు. అయితే నన్ను నేను పోషించుకోవడం కష్టంగా వుందని, తల్లి మీద ఆధారపడి ఎన్నాళ్లు బతకాలని, జీవితం మీద విరక్తి చెంది ఇంటికి సమీపంలో వున్న చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. 2016లో జరిగిన హత్యలో ప్రధాన నిందుతుడని, రౌడీ షీటర్ కేసు కూడా నమోదు అయిందని తెలిపారు. మృతుని తల్లి ఫరిదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. పోస్టుమాస్టర్ నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.